ట్రంప్‌పై దాడి నిజంగా జరిగిందా!?

ట్రంప్ పై దాడి జరిగిందట! అలా ఎలా జరిగింది? నిజమేనా ? నాటకమా? అలాంటి దాడి జరిగే అవకాశం అతి తక్కువ కదా. చాలా కష్టమైన పని కదా. ఒకవేళ అలాంటి దాడి జరిగినా ఆ ప్రయత్నాన్ని సమర్థంగా తిప్పికొట్టగల నైపుణ్యం ఆ దేశానికి అపారంగా ఉంది కదా. కానీ దాడి జరిగిందనే చెబుతున్నారు.

ఆ ప్రాంగణం వెలుపల కాల్పులు జరిగాయి. ఎనిమిది రౌండ్లు కాల్చాడని పోలీసులు చెబుతున్నారు. ప్రాంగణం వెలుపల కాబట్టి అధ్యక్షుడికిఏమీజరగలేదు. ముప్పు తప్పింది. కాల్పులు జరిగిన క్షణాల వ్యవధిలోనే అధ్యక్షుడిని ఆయన కుటుంబాన్ని,కీలక అధికార బృందాన్ని సురక్షిత ప్రదేశానికి తరలించామని అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌస్ ప్రకటించింది. అంతర్జాతీయ మీడియా కూడా ఇదే సంగతిని చెబుతున్నది. శనివారంరాత్రి జరిగిన ఈ దాడికి సంబంధించిన దృశ్యాలను కూడా అమెరికా ప్రభుత్వం విడుదల చేసింది.దాడికి పాల్పడ్డాడని చెబుతున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు ఆ దేశ నేర విచారణవ్యవస్థ ఇప్పటికే ప్రకటించింది. అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కూడా దాడిపై మాట్లాడారు. దాడి లక్ష్యం తానే కావచ్చునని కూడా ఆయన అనుమానం వ్యక్తం చేశారు. దాడి చేసిన వ్యక్తి మానసిక ఆరోగ్యం బాగా లేదని ట్రంప్ ప్రకటించాడు. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన నిఘా వ్యవస్థ కలిగిన అగ్రశ్రేణి దేశం కదా.ప్రపంచంలోని ఏ మూలలోనైనా గూఢచర్యశీ చేయగల పటిష్టమైనతోడేళ్ళ లాంటి సీ ఐ ఏ(సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ) అమెరికా సొంతం కదా.గూఢచర్యశీలో జేమ్స్ బాండ్ 007 తరహా సాహసాలు చేయగల సామర్థ్యం, నైపుణ్యం కలిగిన వేలాది మంది గూఢచారులను కలిగిన అత్యంత పటిష్టమైన నిఘా వ్యవస్థ అమెరికా సొంతం కదా. ఎన్నో దేశాల ప్రభుత్వాలను అస్థిరత పాల్జేసి కూల్చివేసిన చరిత్ర సీ ఐ ఏ కి ఉంది కదా. సాంకేతిక జ్ఞానంలో ఇప్పటికీ అమెరికాయే అగ్ర రాజ్యంకదా? అలాంటిదేశ అధ్యక్షుడిపై దాడి. అది కూడా సొంత గడ్డ(అమెరికా రాజధాని వాషింగ్టన్ నగరంలోని అధ్యక్ష భవనం వైట్ హౌస్ కు అత్యంత సమీపంలో ఉన్న హిల్టన్ అనే స్టార్ హోటల్)పైనే అంటే అనుమానాస్పదంగానే అనిపిస్తున్నది. నమ్మశక్యంగా అయితే లేదు. స్వేచ్ఛగా తుపాకులు ధరించి సంచరించే ఆయుధ సంస్కృతి(గన్ కల్చర్) విస్తృతంగా ఉన్న అమెరికన్ సమాజంలో కాల్పులు. అక్కడ ఇలాంటి దాడులు జరగడంలో వింత, ఆశ్చర్యం ఏమీ లేదు. అక్కడ అధ్యక్షుడిపై దాడులు కూడా కొత్త ఏమీ కాదు. ఇంతకు ముందు పలువురు అధ్యక్షులపై కూడా దాడులు జరిగాయి. 45 యేళ్ళ క్రితం అప్పటి అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ పై కూడా ఇదే హోటల్ లో ఇలాంటి దాడి ఒకటి జరిగింది. తుపాకీ తూటా ఆయన చాతీకి తగిలి తీవ్రంగానే గాయపడ్డారు. అంతకు ముందు జరిగిన పలు దాడుల్లో కొందరు అధ్యక్షులు ప్రాణాలు కోల్పోయారు కూడా. కొందరు అధ్యక్షులు తప్పించుకోగలిగారు. 2024 లో అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో కూడా ట్రంప్ పై ఇలాంటి దాడి ఒకటి జరిగింది.ఆ దాడిలో స్వల్ప గాయం తో ఆయన బయట పడ్డారు. అయితే... ఇప్పుడు నాటి పరిస్థితులు లేవు కదా. ఆ దేశ నిఘా వ్యవస్థ ఇంకా ఎంతో పటిష్టమైనదిగా రూపుదిద్దుకుంది కదా.

సాంకేతికంగా ఎంతో నైపుణ్యం కలిగిన శక్తివంతమైన ఆ దేశ నిఘా వ్యవస్థ ఈ దాడి ప్రయత్నాన్ని ఎందుకు పసిగట్టలేక పోయిందేమిటి! అధ్యక్షుడి చుట్టూ ఉండే అనేక రక్షణ వలయాలను ఛేదించుకొని రెండు తుపాకులు, కత్తుల లాంటి ఆయుధాలతో ఒక ఆగంతకుడు ఆ హోటల్ లోకి ఎలా ప్రవేశించ గలిగాడు? కాల్పులు ఎలా జరపగలిగాడు? ఆ ఆగంతకుడి ప్రవేశాన్ని భద్రతా వ్యవస్థ ఎందుకు అడ్డుకోలేక పోయింది? విందు కార్యక్రమం అకస్మాత్తుగా జరిగింది ఏమీ కాదు కదా. ప్రతియేటా ఆనవాయితీగా జరిగే కార్యక్రమమే కదా. వైట్ హౌస్ వార్తలను కవర్ చేసే జర్నలిస్టులతో ప్రతియేటా అధ్యక్షుడు విందు సమావేశం ఎన్నో యేళ్ళుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు కదా . అలా క్రమం తప్పకుండా నిర్వహించే ఆ దేశ అధ్యక్షుడు నిర్వహించే ఒక కీలక ప్రభుత్వ కార్యక్రమంలో నిఘా, భద్రతా వైఫల్యం ఏమిటిఏ ఉగ్రవాద దాడులను తరచూ ఎదుర్కొంటున్న పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ బంగ్లాదేశ్ లాంటి అర్భక దేశమైతే కాదు కదా. ఇండియాలో కూడా అలాంటి ఘటనలు చాలానే జరిగాయి. ఆయుధ సంపత్తిలో, సాంకేతిక నైపుణ్యంలో, ఆర్థిక శక్తిలో,గూఢ చర్యశీలో, ఇతర అనేక దేశాలపై ఆధిపత్యం చేయడంలో ప్రపంచంలోనే శక్తివంతమైన దేశం కదా. కుట్రలు,కుయుక్తులు, కుతంత్రాల్లో పేరొందిన దేశంలో ఇలాంటి దాడి ఏమిటి? ప్రకటించిన వివరాలను బట్టి దాడి చేసిన వ్యక్తి ఇస్లామిక్ టెర్రరిష్టు కాదని అర్థమైపోతున్నది. క్రైస్తవుడుఅని తెలిసి పోతున్నది.నిరుద్యోగి కూడా కాదని తెలుస్తున్నది. ఇంజినీరింగ్,కంప్యూటర్ కోర్సులు చదువుకున్న విద్యావంతుడని తెలిసి పోతున్నది. కోల్ థామస్ అలెన్ అనే 31 సంవత్సరాల వయస్సున్న ఆ యువకుడు కాలిఫోర్నియా నగరానికి చెందిన వాడని మీడియా వార్తలు చెబుతున్నాయి. ఏ టెర్రరిష్టు సంస్థ కూడా ఇప్పటి వరకు దాడిపై స్పందించలేదు. మరో దేశంలోకి సులభంగా చొరబడి ఆ దేశ అధ్యక్షుడిని కిడ్నాప్ చేసి తమ దేశ జైలులో బంధించగల అమెరికా తన సొంత అధ్యక్షుడి భద్రతలో ఇంత డొల్లతనం ఏమిటి? నిర్లక్ష్యమా ? వైఫల్యమా?ఎన్నో దేశాల్లో కుట్రలు చేసి అనేక దేశాల ప్రభుత్వాలను కూల్చివేసి తన ఏజెంట్లను ఆయా దేశాల పాలకులుగా నియమించుకొని తోలుబొమ్మ ప్రభుత్వాలను ఏర్పాటు చేసి ఆ దేశాల్లోని ప్రకృతి వనరులను దోచుకుంటున్న చరిత్ర అమెరికా "కీర్తి కిరీటం"లో చాలా ఘనంగానే ఉన్నది కదా. అనేక దేశాలపై దశాబ్దాలుగా పెత్తనం చేస్తూ ప్రపంచ పెద్దన్నగా చలామణి అవుతున్న తీరును ప్రపంచం గుడ్లప్పగించి నిస్సహాయంగా చూస్తున్నది. అలాంటి దేశం తన అధ్యక్షుడి భద్రత పట్ల ఇంత నిర్లక్ష్యంగా ఉండడం ఏమిటి! అలా ఉండకూడదు కదా. దాడి నిజమే అయితే అమెరికా నిఘా,భద్రతా వ్యవస్థల దారుణ వైఫల్యంగా ఈ దాడిని అర్థం చేసుకోవాలి. దాడి కాకుండా అది ఒక నాటకమే అయితే మాత్రం క్షమార్హం కాని ఉదంతమే అవుతుంది. ఇరాన్ పై రెండు నెలలుగా జరుపుతున్న యుద్ధానికి వ్యతిరేకంగా అమెరికాలో రోజురోజుకూ పెరిగిపోతున్న ప్రజా వ్యతిరేకత నుంచి జనాన్ని దారి మళ్లించి సానుభూతి పొందే వ్యూహం,పన్నాగం ఏమైనా దాడి వెనక దాగి ఉండవచ్చుననే అనుమానాలు అయితే వ్యక్తమౌతున్నాయి. జరిగిందిదాడో,నాటకమో మరో కుట్రో అనేది తెలిసే అవకాశాలు కూడా చాలా పరిమితం.జరిగింది నాటకమే అయినా దానిని కప్పిపెట్టే అవకాశాలు కూడా ఎక్కువగానే ఉంటాయి. రాజ్యం పట్ల సమాజానికి అసంతృప్తి పెరిగి ద్వేషంగా మారిన సందర్భాల్లో సమాజం ఇలానే స్పందించే అవకాశాలు ఉంటాయి.ఒకవేళ అది దాడే అయితే అలాంటి సామాజిక అసంతృప్తి, ఆగ్రహాల పరిణామమేమో అనుకునే అవకాశం అయితే కొంత ఉంది. రాచరిక రాజ్య వ్యవస్థల్లో కూడా రాజును అంతం చేసి గద్దెను స్వాధీనం చేసుకునే కుట్రలు అనేకం జరిగాయని చరిత్ర చెబుతున్నది. ప్రపంచ వ్యాప్తంగా అలా చాలా మంది రాజులు అంతమైపోయారు. అమెరికా రాచరిక వ్యవస్థ కాక పోయినా అధ్యక్షుడి ధోరణి రాజు,చక్రవర్తి తరహాలోనే ఉంటున్నది. అత్యంత స్వేచ్ఛా ప్రియులు లైన అమెరికన్లు ఇలాంటి నియంతృత్వ పోకడను సహించ లేరు కదా. జరిగిన ఉదంతాన్ని అలాగే అర్థం చేసుకోవలసి వస్తున్నది.

గోవర్ధన్ గందె,
9347056621.

త్యాగానికి ప్రతిరూపం త్యాగరాయ శెట్టి

ఏప్రిల్ 28.. పిట్టి త్యాగరాయ శెట్టి వర్ధంతి

మద్రాసులోని టి.నగర్ పేరు తెలియని వారుండ రేమో. భారత స్వాతంత్ర్యం సాధించడానికి ముందు, మద్రాస్ ప్రెసిడెన్సీగా, 1947 ఆగస్టు 15 న మద్రాస్ ప్రావిన్స్‌గా, 1950 జనవరి 26 న భారత ప్రభుత్వం దీనిని మద్రాస్ రాష్ట్రంగా ఏర్పాటు చేయబడింది.1950 లో రాష్ట్రంగా ఏర్పడిన సమయంలో, ప్రస్తుత తమిళనాడు మొత్తం, కోస్తా ఆంధ్ర, రాయలసీమ, ఉత్తర కేరళలోని మలబార్ ప్రాంతం, దక్షిణ కేరళ లోని బళ్లారి ఇందులో భాగంగా ఉండేవి. 1857నాటికి మ ద్రాసు, కలకత్తా, బొంబాయిలో విశ్వవిద్యాలయాలను ఇంగ్లీషు వారు స్థాపించారు. పాలనా వ్యవహా రాలు, రాజకీయ కార్యకలాపాలకు మదరాసు కేంద్రంగా ఉండడం తెలుగు ప్రాంతం అధికంగా మద్రాసు రాష్ట్రంలో అంతర్భాగం కావడం, సాహిత్యం, సినిమా తదితర రంగాలకు మదరాసు ప్రాంతంతో విడదీయరాని సంబంధం ఉండేది. అందుకేనేమో నాటి అపరాధ పరిశోధన రచనలలో (డిటెక్టివ్ నవలలు) మదరాసు, టి.నగర్ ఎక్కువగా చోటు చేసుకునేది. సినీ పరిశ్రమ కేంద్ర స్థానమైన మదరాసులో దక్షిణాది సినీ తారల సినీ తారల చిరునామాలకు సుపరిచిత మైన పేరు టి. నగర్. ఆ పేరు ఎలా వచ్చిందో నేటితరం చాలా మందికి తెలియదు. టి.నగర్ అంటే త్యాగరాయ నగర్. జస్టిస్ పార్టీ తొలి అధ్యక్షులు, మద్రాసు మాజీ మేయర్ సర్ పిట్టి త్యాగరాయ శెట్టి పేరు మీద వెలసినదే టి. నగర్.త్యాగరాయ శెట్టి మద్రాస్ నగరంలో ఎగత్తూర్ లో 27-4-1852 ఎప్రిల్ 27న న తెలుగు సంపన్న దేవాంగ కుటుంబంలో జన్మించిన చేనేత ముద్దు బిడ్డ. స్వాతంత్ర్యానికి పూర్వమే మద్రాస్ ప్రెసిడెన్సీ కి ముఖ్యమంత్రి అయ్యే అవకాశాన్ని నైతిక విలువలకు కట్టుబడి తిరస్కరించిన వీరిది మహోన్నత వ్యక్తిత్వం ఆయనది. త్యాగాలతో నైతిక విలువలతో జీవితమంతా ప్రజా సేవలోనే గడిపిన త్యాగశీలి. త్యాగరాయ శెట్టి గారు ప్రసిద్ధ న్యాయవాది, ప్రముఖ పారిశ్రామికవేత్త, గొప్ప రాజకీయ వేత్త , మూడు రంగాలను చక్కగా సమన్వయం చేసుకుంటూ ప్రజాసేవలో పునీతులు అయ్యారు.మద్రాస్ నగరంలోనే ప్రాథమిక మరియు ఉన్నత విద్యనభ్యసించి 1873 లో న్యాయ శాస్త్రంలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 1882 నుండి1922 వరకు 40 సంవత్సరాల పాటు మద్రాసు ప్రెసిడెన్సీ కార్పోరేషన్ మెంబర్ గాను చివర మూడు సవంత్సరాలు మేయర్ గాను అత్యంత సమర్థవంతంగా, ప్రజా సేవే లక్ష్యంగా పనిచేశారు.విద్య అభివృద్ధి కొరకు 1897 లో నార్త్ మద్రాస్ హిందూ హైస్కూల్ స్థాపించారు. అంచెలంచెలుగా అభివృద్ధి చెంది1950 నాటికి త్యాగరాయ కళాశాలగా రూపు దిద్దుకుంది. సౌత్ ఇండియా ఛాంబర్ ఆఫ్ కామర్స్ వ్యవస్థాపకుల్లో ఒకరు.1910 నుండి 1921 వరకు ప్రెసిడెంట్ గా పని చేశారు. 1919 లో దివాన్ బిరుదుతో పాటు 1921లో సర్ బిరుదు వరించింది.త్యాగరాయ శెట్టి మొదట కాంగ్రెస్ వాది. క్రియాశీలక నాయకులు. తరువాత జస్టిస్ పార్టీ కి మొదటి అధ్యక్షులు. మరణించే వరకు జస్టిస్ పార్టీ అధ్యక్షుడిగా పని చేశారు. పెరియార్ రామస్వామి నాయకర్ జస్టిస్ పార్టీ అధ్యక్షుడయ్యాక జస్టిస్ పార్టీని పేరు మార్చి "ద్రవిడ కజగం"గా మార్చారు. అందులోంచే డియంకె, అన్నా డియంకె పుట్టాయి. జస్టిస్ పార్టీ ఆశయాలకు , ద్రవిడ కజగం, డియంకె, అన్నా డియంకె లకు స్ఫూర్తిదాత త్యాగరాయ శెట్టి. బడుగు బలహీన, అట్టడుగు వర్గాల శ్రేయస్సు లక్ష్యంగా, పెత్తందారీ ఆధిపత్యాన్ని నిరసిస్తూ సి.నటేషన్ మొదలియార్, డాక్టరు టి.ఎం. నాయర్ మరి 30 మంది, ప్రముఖులతో కలిసి జస్టిస్ పార్టీని స్థాపించారు.1920 లో అయన నాయకత్వం లోనే జస్టిస్ పార్టీ 98 సీట్లకు గాను 63 సీట్లు గెలిచి, అఖండ విజయం విజయం సాధించింది. మద్రాస్ రాష్టానికి ముఖ్య మంత్రిగా త్యాగరాయ శెట్టిని నాటి మద్రాస్ ప్రెసిడెన్సి గవర్నర్ వెల్లింగ్టన్ ఆహ్వానించారు. అయితే త్యాగరాయ శెట్టి నైతిక విలువలకు కట్టుబడి రాజకీయ పార్టీ అధిపతి క్యాబినెట్ లోను కూడా పదవిలో ఉండకూడదన్న "నైతిక కారణంగా" నిరాకరించారు. దక్షిణాది ప్రజలు ఆదరించి అభిమానించే ప్రజా సేవకుడు ప్రజా నాయకుడు. జీవితమంతా చేనేత ఉద్యమాలకు చేనేత సంఘాలకు చేనేత విద్యార్థులకు విరివిగా విరాళాలు ఇచ్చి సహాయం చేసి, చేనేతను ప్రోత్సహించారు. సర్ పిట్టి త్యాగరాయ శెట్టి ఏప్రిల్ 28,1925 న తుది శ్వాస విడిచారు. 40 సంవత్సరాల వీరి నిస్వార్థ సేవకు గుర్తింపుగా కార్పొరేషన్ కార్యాలయం ముందు త్యాగరాయ శెట్టి విగ్రహం ప్రతిష్ఠించారు.

"ముందస్తు జాగ్రత్తే మహా రక్షణ.. నేటి టీకా.. రేపటి ఆరోగ్యం"

సర్వే భవంతు సుఖినః
సర్వే సంతు నిరామయాః।
సర్వే భద్రాణి పశ్యంతు
మా కశ్చిద్ దుఃఖభాగ్ భవేత్॥

(అంటే, అందరూ సుఖంగా ఉండాలి, అందరూ రోగాలు లేకుండా ఉండాలి, అందరూ మంచి దృశ్యాలు చూడాలి, ఎవరూ బాధలు అనుభవించకూడదు) ఈ శ్లోకం ఆరోగ్యం కోసం మనసులో పెట్టుకుంటే, టీకాలు తీసుకోవడం సులువవుతుంది.హాయ్ ఫ్రెండ్స్! 2026లో వరల్డ్ ఇమ్యునైజేషన్ వీక్ (ఏప్రిల్ 24-30) వచ్చేసింది. ఇది ఏమిటంటే, ప్రపంచవ్యాప్తంగా "టీకా తీసుకో, జీవితం రక్షించు!" అని చెప్పేసిన వారం. ఎందుకంటే టీకా తీసుకోకపోతే, వైరస్‌లు మనల్ని "హా హా" అని నవ్వుతూ పట్టుకుంటాయి. ఒకప్పుడు జలుబు, జ్వరం వస్తే మన అమ్మలు, ఏమనేవారు గుర్తుందా అరేయ్ వద్దంటేవిన్నావాబయట ఎక్కువ తిరిగావ్ కాబట్టి జలుబు వచ్చింది!" అనికానీ అసలు విషయం ఏమిటంటే..మన శరీరంలోకి చిన్న చిన్న దుష్ట జీవులు అదేనండి వైరస్ బ్యాక్టీరియా ఫంగై మనలో చొరబడి ఆటలు ఆడుతున్నాయి! అలాంటప్పుడు మనం ఒకవేళ వ్యాక్సిన్ అదేనండి మన టీకా తీసుకుని ఉండి ఉంటేఅది హీరోలా ఎంట్రీ ఇచ్చి"ఏంట్రా మీ ఆటలు అంటూ వైరస్ ను బెదిరించి ముందే నా బాడీకి ట్రైనింగ్ ఇచ్చేసా నిన్ను త రిమి తరి మి కొడతారా!" అని మన శరీరాన్ని స్ట్రాంగ్ చేస్తాయి.. ఇక మన ఇంట్లో చిన్న సూపర్‌హీరోలు అదేనండి మన బంగారాలు అప్పుడే పుట్టిన చిన్న పిల్లలు, నెలల పిల్లలు కానీ, మనలా వాళ్లకు అన్ని వ్యాధులపై సూపర్ పవర్ పుట్టుకతోనే ఉండదు కదా! అప్పుడు టీకాలే వాళ్లకు రక్షణ కవచం లాంటివి. అంటే, వ్యాధులు "వచ్చామా?" అని చూస్తే, టీకాలు "అయ్యో, నిన్ను లోపలికి రానివ్వం" అంటాయి.టీకాలు అంటే వ్యాధులకు "ఎంట్రీ లేదు" బోర్డు లాంటివి.పిల్లలకు టీకాలు వేయ డం అంటే వాళ్లకు ఒక సూపర్ పవర్ షీల్డ్ ఇవ్వడం .సూపర్‌మ్యాన్‌కి కేప్ ఉంటే, పిల్లలకు టీకా కార్డు!కేప్ కంటికి కనిపిస్తుంది, టీకా రక్షణ కంటికి కనిపించదు అంతే.వ్యాధులు వస్తే "ఓ మై గాడ్"అనాలి,టీకాలు వేస్తే "ఓ మై గుడ్" అనాలి!

ఇంతకీ ఇమ్యూనైజేషన్ అంటే ఏమిటి?

ఇమ్యూనైజేషన్ అంటే మన శరీరానికి ముందుగానే "ట్రైనింగ్ క్లాస్" ఇవ్వడం లాంటిది.ఎలా అంటే...పరీక్షకు ముందు చదివితేనే బాగా రాస్తాం కదా!అలాగే, వ్యాధులు రాకముందే టీకా లు వేసుకుంటే శరీరం వాటిని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంటుంది. టీకాలు లేకుండా జీవితం ఎలా ఉంటుందో ఒకసారి ఊహించండి.మీరు పార్టీలో డాన్స్ చేస్తున్నారు, హఠాత్తుగా కోల్డ్ వైరస్ వచ్చి "స్నీజ్ జూన్!" అంటూ మీ నోసును బాంబ్‌గా మార్చేస్తుంది. లేదా పోలియో వైరస్ వచ్చి మీ కాళ్లను "డాన్స్ ఫ్రీజ్" చేస్తుంది! అదే టీకా తీసుకుంటే? వైరస్‌లు మీ ముందు వచ్చి "సారీ సారీ, మీరు సూపర్‌మ్యాన్‌లా ఉన్నారు!" అని పారిపోతాయి. డబ్ల్యూహెచ్వో ప్రకారం "వ్యాక్సినేషన్ ద్వారా ప్రతి సంవత్సరం 2-3 మిలియన్ మరణాల నుంచి ప్రజలు రక్షింపబడుతున్నారు !" అంటే, వ్యాక్సిన్ = సూపర్‌హీరో కప్.టీకా తీసుకోకపోతే, మన శరీరం కామెడీ షో అవుతుంది, ఎలా అంటే.. కఫ్, కోల్డ్, కవరేజ్ ఫ్రీ అన్నట్లుగా . .. డబ్ల్యూహెచ్వో డైరెక్టర్ టెడ్రోస్ అధనోమ్ "వ్యాక్సినేషన్ అనేది మానవాళి యొక్క అత్యంత పెద్ద విజయం. దీని ద్వారా మనం రోగాలను ఓడించగలం!" : టీకా తీసుకో, రోగాలు "ఔట్!" , అని అంటారు.ఇండియన్ ట్విస్ట్: "టీకా తీసుకో, డాక్టర్ బిల్ తీసుకోకు! లేకపోతే, ఫీవర్ వచ్చి మీ పాకెట్‌ను ఫీవర్ చేస్తుంది. ఇండియాలో, మన ప్రభుత్వం యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగామ్‌తో బిడ్డలకు 12 టీకాలు ఫ్రీగా ఇస్తోంది. 2026లో మరిన్ని కవరేషన్ టార్గెట్‌లు! కానీ ఇక్కడ ఫన్ ఫాక్ట్ ఏంటంటే టీకా ఇంజెక్షన్ కంటే, మీ ఫోన్ స్క్రీన్ టచ్ చేయడం మరింత పెయిన్‌ఫుల్పిల్లలకు చిన్న వయసులోనే కొన్ని ముఖ్యమైన టీకాలు వేస్తారు. ఇవి పోలియో, మీజిల్స్, డిఫ్తీరియా, టెటనస్, హెపటైటిస్ వంటి వ్యాధుల నుంచి కాపాడతాయి. టీకా వేయడం అంటే పిల్లల చేతిలో ఒక అఅజఅంఅఎశ్రీవ ఒప్త్రఅవశ్రీఎ పెట్టినట్టే.టీకా తర్వాత కొన్నిసార్లు చిన్న జ్వరం రావచ్చు, ఇంజెక్షన్ చోట కాస్త నొప్పి ఉండొచ్చు, పిల్లలు కాస్త చిరాకు పడొచ్చు. అప్పుడు భయపడాల్సిన అవసరం లేదు. అది "టీకా పని మొదలు పెట్టింది" అన్న చిన్న సంకేతం లాంటిది.టీకా లోపల నుంచి రక్షణనిస్తుందిచిన్నపాటి అసౌకర్యం, పెద్ద ప్రమాదం కంటే చాలా మంచిది కదా! కానీ ఎక్కువ జ్వరం, శ్వాస ఇబ్బంది, లేదా అలెర్జీ లాంటి సమస్యలు వస్తే వెంటనే డాక్టర్‌ను చూపించాలి.తల్లిదండ్రులు టీకా తేదీలను గుర్తుపెట్టుకోవాలి. లేకపోతే "అయ్యో, ఆ రోజు గుర్తుకురాలేదు" అనిపిస్తుంది. అందుకే టీకా కార్డు చాలా ముఖ్యం. అది పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన చిన్న డైరీ లాంటిది.మొత్తానికి, టీకాలు పిల్లల ఆరోగ్యానికి చాలా అవసరం.

"టీకా అంటే భయం కాదు – టీకా అంటే రక్షణ."సరైన టైం టీకా వేయించటం అంటే ప్రేమగా చూసుకోవటం. ఇండియాలో వ్యాక్సినేషన్ వారం కార్యక్రమాలు సాధారణంగా అవగాహన, రక్షణ, భాగస్వామ్యం అనే మూడు లక్ష్యాలతో సాగుతాయి.

సర్వే భవంతు సుఖినః
సర్వే సంతు నిరామయాః।

అందరూ సుఖంగా ఉండాలి, అందరూ రోగాల నుంచి దూరంగా ఉండాలి అనే భావమే వ్యాక్సినేషన్ వారం సారాంశం.మన దేశంలో వ్యాక్సినేషన్ ప్రోగ్రాం పై ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి రకరకాల మార్గాలను అన్వేషిస్తాయి దానిలో భాగంగా అవగాహన ర్యాలీలు: పాఠశాలలు, కాలేజీలు, గ్రామాలు, పట్టణాల్లో టీకాలపై సందేశాలు చెప్పే ర్యాలీలు నిర్వహిస్తారు.హెల్త్ టాక్స్: డాక్టర్లు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు ప్రజలకు టీకాల అవసరం వివరించుతారు.ప్రత్యేక టీకా శిబిరాలు: పిల్లలు, గర్భిణీలు, అవసరమైన వయసు గుంపులకు టీకా లు వేయడానికి క్యాంపులు ఏర్పాటు చేస్తారు.మిథ్స్ క్లియరింగ్ సెషన్స్: "టీకా వేస్తే బలం తగ్గిపోతుంది" వంటి అపోహలను శాస్త్రీయంగా తొలగిస్తారు.

హలో మిత్రమా ఈ క్రింది కోట్స్ సరదాగా కనిపిస్తాయి కానీ కానీ సీరియస్‌గా తీసుకోండి టీకా అంటే సూది మాత్రమే కాదు, అది సురక్షిత భవిష్యత్తుకి టికెట్.

"జ్వరం వచ్చిన తర్వాత పరుగెత్తడం కంటే, ముందే టీకా వేసుకోవడం చాలా తెలివైన పని."

"వైరస్‌తో వాదన పనికిరాదు, టీకాతోనే దానికి చెక్ పెట్టాలి."టీకా లేకపోతే వ్యాధులు "హలో" అంటాయి.టీకా ఉంటే వ్యాధులు "బై బై" అంటాయి.పిల్లలు ఆరోగ్యంగా ఉంటే, మన ఇంట్లో చిరునవ్వులు ఎక్కువ ఏమంటారు.

సర్వైకల్ క్యాన్సర్.. ,ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో వచ్చే నాలుగో అత్యంత సాధారణ క్యాన్సర్

క్యాన్సర్ ఇది ప్రపంచంలో ప్రతి ఒక్కరిని కూడా వణుకుతున్నటువంటి ఓ భయంకరమైన నిజం కరోనాతో కొన్ని రోజులే పోరాటం కానీ నీ క్యాన్సర్ తో అనుక్షణం పోరాడాల్సిన వచ్చింది . చాలా రకాలైన క్యాన్సర్స్ ఉన్నప్పటికీ మహిళల్ని అత్యంత దీనమైన స్థితిలోకి నెట్టివేసే క్యాన్సరే సర్వైకల్ క్యాన్సర్.. ,ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో వచ్చే నాలుగో అత్యంత సాధారణ క్యాన్సర్. ఇండియాలో మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్ తర్వాత ఎక్కువగా సోకుతున్నది ఈ క్యాన్సరే. ఇది చాలా సార్లు ప్రారంభ దశలో లక్షణాలు కనిపించవు కాబట్టి "సైలెంట్ కిల్లర్" అని కూడా అంటారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ కేసుల్లో నాలుగో వంతు కేసులు, మూడో వంతు మరణాలు మన దేశం నుంచే నమోదవుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.మన దేశంలో 100 మంది మహిళల్లో ఒకరు ఈ క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. 30 నుంచి 69 ఏళ్ల మధ్య వయసున్న మహిళల మరణాల్లో 17 శాతం దీని కారణంగానే జరుగుతున్నాయి. సర్వైకల్ క్యాన్సర్ అనేది గర్భాశయ ముఖద్వారంలో మొదలయ్యే ఒక రకమైన క్యాన్సర్. స్త్రీ గర్భాశయం కింది భాగంలో గర్భాశయాన్ని, యోనిని కలిపే సిలిండర్ ఆకారంలో ఉండే దానినే గర్భాశయ ముఖద్వారాం (సర్విక్స్) అంటారు. చాలా వరకు గర్భాశయ క్యాన్సర్లు గర్భాశయం బయటి ఉపరితలంపై ఉన్న కణాల నుంచి మొదలవుతాయి. సర్వైకల్ క్యాన్సర్ సోకడానికి అతి ప్రధానమైన కారణం హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ). ఎక్కువమంది భాగస్వాములతో లైంగిక చర్యలో పాల్గొనడం, గర్భ నిరోధక మాత్రలు ఉపయోగించడం, ధూమపానం అనారోగ్యకర జీవనశైలి, పీరియడ్స్ సమయంలో శుభ్రత పాటించకపోవడం ,వంశపారం పర్యంగా.. తదితర కారణాల ద్వారా ఇది సంక్రమించే అవకాశం ఉందంటున్నారు నిపుణులు.

వ్యాధి లక్షణాలు,
- రుతుక్రమంలో సమస్యలు
- యోని ద్వారా రక్తస్రావాలు
- కలయిక తర్వాత రక్తస్రావం
- యోని నుండి దుర్వాసన
- రక్తము గడ్డలు
- పొత్తికడుపు నొప్పి
- పీరియడ్స్ ఆగిపోయిన తర్వాత కూడా రక్తస్రావం బరువు తగ్గటం,కాళ్లవాపు
- నీరసం ,విరోచనాలు
-యూరిన్,మోషన్ పోవడంలో ఇబ్బంది,

జవతీజఅఝశ్రీ ఝఅఎవతీ నుంచి మహిళలకు విముక్తి కల్పించే వ్యాక్సిన్ కూడ వచ్చేసింది. ఈ కేన్సర్‌కు తొలిసారిగా ఇండియాలో వ్యాక్సిన్ లాంచ్ అయ్యింది. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జితేంద్ర సింహ్ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌కు వ్యాక్సిన్‌ను లాంచ్ చేశారు. సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ సంయుక్తంగా ఈ టీకాను అభివృద్ధి చేశాయి.ఇది మొదటి క్వాడ్రివాలెంట్ హ్యూమన్ పాపిల్లోమావైరస్ టీకా . నేషనల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం కింద 9-14 ఏళ్ల బాలికలకు గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ టీకా ఇవ్వనున్నారు. త్వరలోనే దేశవ్యాప్తంగా టీకా పంపిణీ ప్రారంభమవుతుంది.హెచ్పీవీ వ్యాక్సిన్ అనేది గర్భాశయ క్యాన్సర్‌కు కారణమయ్యే వైరస్‌ల నుండి రక్షణ కల్పించే టీకా.

ఇది ముఖ్యంగా హెచ్పీవీ 16, 18 వంటి ప్రమాదకర రకాల నుంచి రక్షిస్తుంది. ఈ టీకా తీసుకుంటే సర్వికల్ క్యాన్సర్ ప్రమాదాన్ని 90% వరకు తగ్గించవచ్చు. 9 నుండి 14 సంవత్సరాల బాలికలకు అత్యుత్తమ సమయం. 15 సంవత్సరాల పైబడిన యువతులు కూడా తీసుకోవచ్చు.9-45 సంవత్సరాల మధ్య వయస్సు వారికి ఇవ్వవచ్చు ముఖ్యంగా పెళ్లి లేదా లైంగిక జీవితం ప్రారంభం కాకముందే వేయించుకుంటే ఎక్కువప్రయోజనం ఉంటుంది. దీనితో పాటుగా అదనపు జాగ్రత్తలు అంటే ముందస్తుగానే
- 30 ఏళ్ల తర్వాత రెగ్యులర్ స్క్రీనింగ్ చేయించుకోవాలి
- వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి
- ఆరోగ్యకరమైనజీవనశైలి అవసరం

తెలంగాణ ప్రభుత్వం బాలికల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని కీలక నిర్ణయం తీసుకుంది: 14--15 సంవత్సరాల బాలికలకు ఉచిత హెచ్పీవీ వ్యాక్సిన్. రాష్ట్రంలో లక్షలాది బాలికలకు ఈ టీకా అందించాలనే లక్ష్యం.ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో టీకా అందుబాటులో ఉంటుంది.ఇది కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గిస్తూ, ఆరోగ్య రక్షణను పెంచుతుంది.

"శరీరమాద్యం ఖలు ధర్మసాధనం"
అంటే మన శరీరమే మనకు ప్రధానమైన సాధనం. దాన్ని కాపాడుకోవడం .

మన దేశంలో ప్రభుత్వం ఉచితంగా టీకాలు ఇస్తుంది. దయచేసి"మిస్ అవ్వకండి... టీకా వేయించుకోండి!" అని చెప్పడం మన బాధ్యత.

ఎన్ సి హెచ్ కృష్ణ జ్యోతి
ఖమ్మం